భారత దేశంలో అత్యధికంగా విక్రయ మవుతున్న పరుపు

**Kurl-on®**

దానికి తోడును కనుగొన్నది

**Kurlopillo**



సౌకర్యార్ధకరమైన రాత్రులకు విజయం సాధించే వర్గంపై
అప్పుడు మీరు పందెం కాయవచ్చు

KURLOPILLO - చక్కటి సౌకర్యమైన దిండ్లు మెడకు, తలకు
ఖచ్చితంగా సరిపోయే మేరకు అదరవు.

KURLOPILLO నిద్రించే ప్రతివ్యక్తి అవసరాలకు సరి పోతుంది
గట్టి అదరవు కోరేవారికి కల్పన దిండ్లు. మెత్తదనం విశేష
సౌకర్యం ఆశించేవారికి డ్రీంఫ్లవర్ దిండ్లు.

KURLOPILLO మానవ సౌకర్యం తన వ్యవహారం నిర్వహింప
జేసినవారినుండి. KURL-ON ఉత్పత్తిదార్లు

**Kurlopillo & Kurl-on®**

**సంపూర్ణ విశ్రాంతియుత రాత్రులకు**

కర్నాటక కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్
మార్కెటింగ్ డివిజన్: ఇండస్ట్రీ హౌస్ 45, ఫెయిర్ ఫీల్డ్ రోడ్,
బెంగళూరు-560001 ఫోన్ : 72710, 70769

MASS/KURL-ON/88

Available with all Kurl-on dealers.
**Area Sales Office:** 3-4-709, Narayanguda,
Hyderabad-500 029. Phone: 234560.
Dealership inquiries welcome from unrepresented areas.

# ముఖస్తుతి



లింక్ ఎక్స్‌ప్రెస్ రాత్రి పదకొండు అయ్యేసరికి విజయనగరం స్టేషన్‌లో ఆగింది. లోపల కూర్చుని వున్న ప్రయాణికులు ఒకరినొకరు తోసుకుంటూ బయటపడసాగారు.

ఆ జనాల నుంచి దారి చేసుకుని స్టేషన్ బయటకు వచ్చిన అప్పారావుని రిక్షావాళ్ళు ముట్టుముట్టారు. వాళ్ళందరిని తప్పించుకుని ఆఖరున ఆగివున్న రిక్షా దగ్గరకు చేరిన అప్పారావు–

"ఏయ్ నాయుడూ! కోట దగ్గరకి రిక్షా కడ్తావా" అని అడిగాడు.

"ఎక్కండి బాబు" అంటూ రిక్షావాడు సీటు దులిపాడు తువ్వాలుతో.

ఎంత ఇవ్వమంటావోయ్ నాయుడూ" అంటూ స్టయిల్‌గా అడిగాడు అప్పారావు.

"దరమ పెబువులు మీతో బేరవేటండీ? మీకు తోచింది ఇయ్యండి" అన్నాడు రిక్షా డ్రైవరు.

ఆ మాటతో ఉబ్బిపోయిన అప్పారావు "సరే పద అంటూ బ్రీఫ్‌కేస్‌తో రిక్షా ఎక్కాడు. గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ అంటించి నిర్మానుష్యంగా వున్న రోడ్డును చూడ సాగాడు.

"సార్ ఎటువైపు వెళ్ళాలి?" అంటున్న డ్రైవర్‌తో

"ఆ పక్క సందులో మూడో ఇంటి దగ్గర ఆపేసెయ్" అన్నాడు అప్పారావు.

ఎప్పటిలాగే మూడు రూపాయిలు జేబులోంచి తీసి ఇస్తూ రిక్షా దిగాడు. రిక్షావాడు డబ్బులు తీసుకోకుండా

"ఏంది బాబు, మూడిత్తన్నారు కనీసం ఆరు రూపాయిలిప్పించండి" అన్నాడు.

అప్పారావు అదిరిపడి "నన్ను ఈ ఊరికి కొత్త అనుకున్నావా ఆరు రూపాయిలు అడుగుతున్నావు. మీకు తోచింది ఇవ్వమన్నావు. అందుకే అందర్లాగే ఇచ్చాను. దానికితోడు అసలు లగేజి లేనేలేదు. కావాలంటే మరో అర్ధరూపాయి తీసుకో!" అన్నాడు అప్పారావు.

"మీ లాంటి పెద్ద మనుషులు న్యాయంగా డబ్బులు ఇస్తారనుకొని ఏదో తోచింది ఇవ్వమన్నాను. అంతేగాని ఇలా ముష్టి మూడున్నర రూపాయిలు ఇత్తారనుకోలేదు."

"ఇట్టముంటే ఆరు రూపాయిలు ఇవ్వండి నేకపోతే మానెయ్యండి. ఉత్తినే ఎవరికో బేరం కట్టాననుకుంటాను" అంటూ గట్టిగా అరవసాగాడు రిక్షా డ్రైవరు.

వాడి అరుపులతో మేలుకుని వున్న రెండు, మూడు ఇళ్ళవాళ్ళు ఏంటి గొడవ అనుకుంటూ బయటకు వచ్చారు.

వాళ్ళలో ఒకతను "ఏంటి సార్ గొడవ" అంటూ అడిగేసరికి–

"చూడండి. స్టేషన్ దగ్గర ఎక్కినప్పుడు ఏదో తోచింది ఇవ్వమన్నాడు. అలాగని ఇప్పుడు మూడున్నర రూపాయిలు ఇస్తే పుచ్చుకోకుండా, పైపెచ్చు ఆరు రూపాయిలు ఇవ్వమని గొడవ పెడుతున్నాడు" అన్నాడు అప్పారావు.

"అసలు బేరం చేయకుండా రిక్షా ఎక్కడం మీరు చేసిన పొరపాటు. అందువల్ల అతను అడిగినంతా మీరు ఇచ్చేస్తేనే మంచిది" అంటూ మరో వ్యక్తి జవాబిచ్చాడు.

'ఇక తప్పదు' అనుకుని అప్పారావు ఆరు రూపాయిలు తీసి రిక్షావాడి చేతిలో పెట్టాడు.

'ఇలాటి బేరాలు రోజుకొకటి తగిల్నా సుకంగా వుంటాది. ఈయాల్టికి మరి బేరాలు కట్టక్కర్లేదు. మందుకొట్టి హాయిగా తొంగోవచ్చు' అనుకుని ప్రభుత్వ సారాయి దుకాణం కేసి రిక్షాని తిప్పాడు. — శ్రీనివాసరావు అవధానుల